



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు 9


# సహకార సమరం..?




## పాలక వర్గాల రద్దుతో జిల్లాలో మొదలైన సహకార సందడి

## డీసీసీబీ, పీఏసీఎస్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాల వర్గాలకు త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఏడాదిన్నర కిందటే వాటి పాలక వర్గాల గడువు ముగిసిపోయింది. అయితే ప్రభుత్వం ఆరు నెలలకోసారి ఆయా పాలకవర్గాల గడువును పొడిగిస్తూ వచ్చింది. ప్రస్తుతం పాలక వర్గాల గడువును ఈ సారి గడువు పొడిగించకుండా ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చింది. ఇందులో భాగంగా ఆయా పాలక వర్గాలను రద్దు చేస్తూ ఈనెల 19న ఉత్వర్వులు జారీ చేసింది. డీసీసీబీల పర్సన్ ఇంచార్జిలుగా కలెక్టర్లు, సొసైటీలకు సహకార ఆఫీసర్లను నియమించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. సొసైటీ ఎన్నికలు నిర్వహించేంత వరకు వీరి ఆధ్వర్యంలో డీసీసీబీ, సహకార సంఘాలు పనిచేస్తాయి. జిల్లాలో 2020 ఫిబ్రవరిలో డీసీసీబీ, సొసైటీలకు ఎన్నికలు జరిగాయి. గతేడాది ఫిబ్రవరి 4వ తేదీతో పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. బీఆర్ఎస్ పాలనలో డీసీసీబీ చైర్మన్‌గా మనోహర్‌రెడ్డి ఎన్నికయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన తాండూరు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఖాళీగా ఉన్న డీసీసీబీ చైర్మన్ పోస్టును కొత్తకుర్మ సత్తయ్యకు అప్పగించారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా పట్లోళ్ల కృష్ణారెడ్డి పూర్తికాలం కొనసాగారు. డీసీఎంఎస్‌లో 10 డైరెక్టర్ స్థానాలు ఉన్నాయి. వీటికి త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయి. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 57 సహకార సంఘాలున్నాయి. ఈ పాలక వర్గాలకు సహకార సంఘం చైర్మన్లతో పాటు వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు ఉన్నారు. పదవీ కాలం ముగిసనందున ఎన్నికలు నిర్వహిస్తే 57 మందికి చైర్మన్ పదవులు లభించే అవకాశాలున్నాయి. సహకార సంఘాల పరిధిలో సుమారు 1.25 లక్షల మందికి పైగా రైతులు సభ్యులుగా ఉన్నారు. వీరంతా సహకార సంఘాల పాలక వర్గాల ఎన్నికల్లో ఓట్లు వేయనున్నారు. రైతులకు రుణాలు ఇప్పించడంతో పాటు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందించడంలో సహకార సంఘాలు దోహదపడుతాయి. రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటుధరకు కొనుగోలు చేసే కార్యక్రమాలను సహకార సంఘాలు చేపడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు రైతులకు సరిపోవడం లేదని, కొత్తగా మరిన్ని సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని రైతుల నుంచి విజ్ఞప్తులు రావడంతో కొత్తగా మరో 16 సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఈ మేరకు త్వరలోనే కొత్తగా మరో 16 సహకార సంఘాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో పీఏసీఎస్‌ల స్థానాలు మరిన్నీ పెరగనున్నాయి. పీఏసీఎస్‌లకు ఎన్నికలు త్వరలో రానుండటంతో ఆశావహులు బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు.

## రేపు యథావిధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో యథావిధిగా సోమవారం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. తిరిగి యథావిధిగా ప్రజావాణి కొనసాగనుందని ఆయన తెలిపారు.

## ముస్తాబవుతున్న పంచాయతీ కార్యాలయాలు

- రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచ్‌ల రాక
- ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతున్న కొత్త పాలకవర్గాలు

6లో



## రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

2లో

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు
- బిజెపి మద్దతుతో గెలిచిన సర్పంచులకు సత్కారం

## రోడ్డు పక్కన కర్ణాటక యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థుల మెమోలు

రోడ్డు పక్కన కర్ణాటక యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థుల మెమోలు

2లో


రోడ్డు పక్కన పడి ఉన్న విద్యార్థుల మెమోలు


విద్యార్థుల మెమోలను పరిశీలిస్తున్న పోలీస్

# రోడ్డు పక్కన కర్ణాటక యూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థుల మెమోలు

**కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 20):** కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ శివారులో షాద్‌నగర్–పరిగి రోడ్డు పక్కన ఉన్న ముళ్ల కంపలో కర్ణాటక రాష్ట్రంలోని బెలగావిలోని విశ్వేశ్వరాయ టెక్నాలజీ యూనివర్సిటీకి అనుబంధమైన దోడ్డబల్లాపూర్‌కు చెందిన ఆర్‌ఎల్ జాలప్ప ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ, బెంగళూర్‌కు చెందిన ఎస్‌జేబి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బీఈ ఫస్ట్ సెమిస్టర్, జనవరి 2015 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల మెమోలు పడి ఉన్నాయి. రోడ్డు పక్కన ఉన్న ముళ్ల కంపలో


వ్యాన్‌లోకి వెస్తున్న విద్యార్థుల మెమోలు

చెల్లా చెదరుగా పడి ఉన్న మెమోలలను అటుగా వెళ్తున్న కొద్ది మంది ప్రయాణికులు గమనించి, శ్రీరంగాపూర్ గ్రామస్థులకు తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల వారు అక్కడ గుమిగుడి విద్యార్థుల



ఓ విద్యార్థిని మెమో

మెమోల గురించి తెలుసుకున్నారు. విషయాన్ని పోలీసులకు తెలుపడంతో, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మెమోలను ఓ వ్యాన్‌లో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కర్ణాటక రాష్ట్రంలోని దొడ్డబల్లాపూర్, బెంగళూర్ ఇంజనీరింగ్ కాలేజీలకు ఈ విషయం గురించి సమాచారం అందజేసినట్లు స్థానిక ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ తెలిపారు.

# రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు, కార్యకర్తలకు కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని కందుకూరు, మహేశ్వరం మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్దతు గెలిచిన సర్పంచులకు శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ శ్రీరాములు యాదవ్, బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో నూతన సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని, దానికి నిదర్శనం ఇటీవల జరిగినటువంటి సర్పంచి ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీకి విశేషణ ఆదరణ లభించిందని అన్నారు. రానున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలందరూ బిజెపిని ఆదరించాలని, నాయకులు ,కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

రామచంద్రారావు మాట్లాడుతూ... భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్న కందుకూరు మండలంలో మెజార్టీ సర్పంచ్ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి జీ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, టి యదీష్, రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారికి వినతి పత్రం



**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** మణికొండ సర్కిల్‌లోని జలమండలి నీటి బిల్లుల విషయంలో క్యాన్‌నెంబర్ కేటాయిస్తూ 56 నెలల బకాయిలు వసూలు చేయడం సరికాదని ఈ విషయము పై పునరాలోచన చేయాలని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి నాయకులు జి. శ్రవణ్‌కుమార్‌తో కలిసి జలమండలి అధికారులు ఎండి. అశోక్‌రెడ్డి, జి.ఎం. శ్రీనివాస్‌రెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేశారు.

## బిఆర్ఎస్ నాయకులతో పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి సమావేశం





**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో బిఆర్ఎస్ స్థానిక అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆధ్వర్యంలో అభిమానుల సమావేశం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పార్టీ యువ నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి పాల్గొని నాయకులకు ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపల్‌లో ప్రస్తుతానికి రెండు డివిజన్‌లుగా విడిపోయి రాబోయే రోజుయో రోజుల్లో మూడు లేదా నాలుగు డివిజన్‌లు అయినా కూడా ఎలాంటి తారతమ్యం లేకుండా అందరు కలిసి క ట్టుగా పని చేసి గులాబి జెండా ఎగురవేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేస్తున్న అరాచక పాలన గురించి ప్రతి ఇంటింకి చేరేలా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. డబ్బులకు లొంగిపోయి పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీలు మారె వారిని అసలు ప్రోత్సహించమని, ప్రస్తుత శాసన సభ్యులు ఏ పార్టీలో మనుగడ కొనసాగిస్తున్నాడో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం సబ్సిడీతో ట్రాన్స్‌జెండర్స్‌కు స్వయం ఉపాధి రుణాలు

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** వంద శాతం సబ్సిడీతో టాన్స్‌జెండర్స్ స్వయం ఉపాధి రుణాలు పొందటానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి శ్రీలత తెలిపారు. 2025–26 సంవత్సరానికి గాను జిల్లాలో 40 యూనిట్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి యూనిట్‌కు రూ.75 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. 40 మంది లబ్ధిదారులకు 30 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా ట్రాన్స్ జెండర్స్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని సంక్షేమాధికారికి దరఖాస్తులను ఈనెల 30 వరకు సమర్పించాలని ఆమె చెప్పారు.

## విదేశీ విద్యకు ప్రోత్సాహం..

- పేద మైనారిటీ విద్యార్థులకు ఉపకార వేతనాలు
- ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం (ఫాల్‌సీజన్ 2025)లో అర్హులైన పేద మైనారిటీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీశాఖ అధికారి నవీన్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఎంపిక చేయబడిన విదేశాలలోఏదైనా యూనివర్సిటీలో 2025 జూలై 1 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రవేశం పొంది ఉండాలని చెప్పారు. అర్హతగల విద్యార్థులు డిసెంబర్ 20 నుంచి జనవరి 19 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాని ఆయన తెలిపారు.

## చెరువులో గుర్రెపు డేక్కను వెంటనే తీసివేయాలి





మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20): మణికొండ మున్సిపల్‌లోని పెద్ద చెరువులో గుర్రపుడెక్క పెరగడంతో మణికొండ పరిధిలోని అల్కాపూర్, నెక్నాంపూర్, పుప్పాలగూడా, వెంకటేశ్వర నగర్ కాలనీతో పాటు వివిధ ప్రాంతాల్లో దోమల బెడద పెరగడంతో శనివారం మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కె. నరేందర్, మున్సిపల్ కమిషనర్ శంకర్‌తో కలిసి పెద్దచెరువుని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రపు డెక్క తొలగించాలని, దీనివల్ల దోమలు బాగా వృద్ధి చెందుతాయని వెంటనే తీసివేయాలని మున్సిపల్ అధికారులను కొరారు. గుర్రెపు డెక్కను తీసివెస్తే నీటీ డైవర్షన్ క్లియర్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ మెరుగు జితెందర్, మాజీ కౌన్సిలర్ యాలల నరేష్, లక్ష్మీనారాయణ, తాజుద్దిన్, మీన ముత్యాలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు రావాలని ఎమ్మెల్యేకి ఆహ్వానం



**మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** ఈ నెల 25వ తేదిన జరుగనున్న క్రిస్మస్ వేడుకలకు హజరుకావాలని మణికొండ మున్సిపల్ బాప్టిస్ట్ చర్చ్ వాసులు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసుకొని స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, అన్ని వర్గాల ప్రజలు వేడుకల్లో పాల్గొనాలని వారు కొరారు. అనంతరం మణికొండ మున్సిపల్ గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డికి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ నాయకులు శ్రవణ్ కుమార్, బాప్టిస్ట్ చర్చ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్లపహాడ్ సర్పంచ్‌గా ముచ్చర్ల ఈదమయ్యగౌడ్

- జనరల్ స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగా 187 ఓట్ల మెజార్టీతో సర్పంచ్‌గా గెలుపొందిన ఈదమయ్యగౌడ్‌కు గ్రామస్థుల అభినంధనలు
- నాపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించి దొడ్లపహాడ్ సమగ్రాభివృద్ధికి పాటుపడతా
- మేజర్‌న్యూస్‌తో నూతన సర్పంచ్ ఈదమయ్యగౌడ్



**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20):** మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామపంచాయతి స్థానం జనరల్‌కు రిజర్వ్ అయినప్పటికి గ్రామస్థులు తనపై నమ్మకంతో 187 ఓట్ల మెజార్టీనిచ్చి సర్పంచ్‌గా గెలిపించినట్లు నూతన సర్పంచ్ ముచ్చర్ల ఈదమయ్యగౌడ్ అన్నారు. తనపై ఉంచిన ప్రజల నమ్మకాన్ని కాపాడుకుంటూ దొడ్లపహాడ్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ మేరకు దొడ్లపహాడ్ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఈదమయ్యగౌడ్ శుక్రవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ జనరల్ స్థానంలో నేను సర్పంచ్‌గా పోటీచేసేందుకు ప్రోత్సహించి గెలిపించిన స్థానిక రాజకీయపార్టీల నాయకులు, గ్రామస్థులు, సన్నిహితులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాబోవు రోజుల్లో ప్రజలు, స్థానిక నాయకులు సలహాలు, సూచనలు పాటించి గ్రామపంచాయతి ఉపసర్పంచ్ కారింగు జంగయ్యగౌడ్, వార్డుసభ్యులు శివరాజ్‌గౌడ్, ఉడుతల అనిత, ఉడతల మల్లేష్‌గౌడ్, పాలకవర్గ సభ్యులందరి సహకారంతో దొడ్లపహాడ్‌ను సమస్యలు లేని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈదమయ్యగౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## చంద్రాయన్‌పల్లి నూతన సర్పంచ్ రాధరమేష్‌రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి అభినంధనలు





**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20):** మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఆమనగంటి రాధ రమేష్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులను శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాలతో సత్కరించి అభినంధించినట్లు కాంగ్రెస్ నాయకులు గడుసు తానయ్య (అక్తర్) తెలిపారు. ఈ మేరకు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మండలంలోని వివిధ గ్రామపంచాయతిల నూతన సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో పాటు చంద్రాయన్‌పల్లి నూతన సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ అవ్వారి జ్యోతిపాండు, వార్డుసభ్యులు గడిగె సాలమ్మ, గడుసు అరుణదాసు, బైకని శేఖర్, మెండె సురేష్, ఎల్సని యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,కసిరెడ్డి రాంరెడ్డి, కసిరెడ్డి నర్సిరెడ్డి, కసిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, బైకని బద్రి, మెండె యాదయ్య, మెండె రాజు, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, దోనాల రజినికాంత్‌రెడ్డి, హరిప్రసాద్, లక్ష్మయ్య, బాల్‌రాం, ముత్తయ్య, ఎల్గూరి శేఖర్, అవ్వారి శంకర్‌లతో కలిసి కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు గడుసు తానయ్య వివరించారు. ఈ సందర్భంగా చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి ఎన్నికల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా బరిలో ఉండి ప్రజల ఆధరాభిమానాలతో ఘన విజయం సాధించడం పట్ల రాధరమేష్‌రెడ్డిని, పాలకవర్గసభ్యులను ఎమ్మెల్యే అభినందించి గ్రామాభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చినట్లు తానయ్య వివరించారు.

# రైతుల సౌలభ్యం కోసం ఫర్టిలైజర్ యాప్

- ఈనెల 20నుండి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం
- మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్



**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 20) :** రైతుల సౌలభ్యం కోసం వ్యవసాయశాఖ ఫర్టిలైజర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ అన్నారు. వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ యాసంగి సీజన్ యూరియాను కొనుగోలు చేసేందుకు అమల్లోకి తెచ్చిందన్నారు. గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ యాప్ ద్వారా పంట విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలోని ఏ డీలర్, సోసైటిలలో అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవచ్చన్నారు. ఒకసారి బుక్‌చేసుకున్న తర్వాత 24గంటలలోపు రైతు డీలర్ దగ్గర యూరియా కొనుగోలు చేయకపోతే బుకింగ్ రద్దవుతుందన్నారు. యూరియా కోసం రైతులు మళ్లి బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పట్టాదారులు,పట్టా పుస్తకాలు లేని రైతులు, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. కౌలుదారులు కౌలుకు తీసుకున్న భూయజమాని పట్టాదారు పాస్‌బుక్ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చుని, భూ పట్టాదారులు ఓటీపీ చెప్పాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయశాఖ ద్వారా ఈ యాప్‌ను రైతులకు అలవాటు చేయడంతో పాటు అవగాహన కల్పిస్తుందన్నారు. రైతులందరూ యాప్‌ను వినియోగించుకుని యూరియాను కొనుగోలు చేసుకోవచ్చన్నారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15రోజుల వ్యవధిలో విడతల వారిగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమల్లో ఉంటుందన్నారు. దీనివలన యూరియా సరఫరాలలో అంతరాయం లేకుండా ఉండడంతో పాటు అక్రమ నిల్వలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

**-ఆకట్టుకున్న చిన్నారుల ఆటలు,పాటలు**




**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 20) :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు సమీపంలోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ తాత,నానమ్మ, అమ్మమ్మలతో ఆనందంగా గడిపారు. పాఠశాలలో నేర్చుకున్న విద్యబుద్దులు, ఆటపాటలు తాత, నానమ్మ, అమమ్మలకు వివరించడంతో సంతోషంగా మురిసిపోయారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా మాట్లాడుతూ.... తాతలు, నానమ్మలు తమ మనవాళ్లు, మనవరాళ్లకు తప్పొప్పులు, కుటుంబ బంధాలు, విలువలను వివరించాలన్నారు. తమ పాఠశాలలో జ్ఞానం, విలువ ఆధారిత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు వారిని మంచిదారిలో పెట్టాలని సూచించారు. అనంతరం చిన్నారులు తాత,నానమ్మ, అమమ్మల హృదయాన్ని హత్తుకునే ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో తాత, నానమ్మ, అమమ్మల ఆటలు ఆడారు.

## నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-నియోజకవర్గ ఇంచార్జీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**



**చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 20) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీజి పేరును తొలగించినందుకు నేడు మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోకజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్ ఆధ్వర్యంలో ఉదయం 10:30గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మె మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీచందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహ్మారెడ్డి, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మాజీ ఎంపీలు హాజరవుతున్నారని తెలిపారు. సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉప సర్పంచ్ ఎన్నికను మళ్ళీ నిర్వహించాలి

**సర్పంచ్ తిరుగమల్ల సుమలత**


**కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** రాచులూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నికలు మోసం జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందని ఉప సర్పంచ్ ఎన్నికను మళ్ళీ నిర్వహించాలని సర్పంచ్ తిరగమల్ల సుమలత కృష్ణ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ ఎన్నికకు సంబంధించి మినిట్స్ బుక్ లో మాకు తెలియకుండానే రాచలూరు పంచాయతీ కార్యదర్శి సమక్షంలోని సంతకాలు పెట్టించారని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి, నూతనంగా ఎన్నుకోబడ్డ ఉప సర్పంచ్ అభ్యర్థి ఇద్దరు కుమ్మక్కై మిగతా సభ్యులను మోసం చేశారని వారు తెలిపారు. సర్పంచ్ తో పాటు, ఐదుగురు వార్డు సభ్యుల కోరం ఉన్నామని, మరొకసారి ఉప సర్పంచ్ ఎన్నిక జరిపించాలని సుమలత ఎంపీడీవోను కోరారు.

## కారు ఢీకొని స్కూటిపై వెళ్తున్న మహిళ దుర్మరణం



**నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20):** నందిగామ మండలం మేకగూడకు చెందిన కొంకని సునిత (30) అనే మహిళ స్కూటిపై తన వ్యవసాయ పొలం నుండి ఇంటికి వెళ్తుండగా మేకగూడ శివారులోని సాహిత్య కమాన్ ఎదుట దర్గావద్ద మెయిన్‌రోడ్డుపై వెనుకనుండి అతివేగంగా వచ్చిన కారు స్కూటిని ఢీకొట్టడంతో సదరు మహిళ తీవ్ర గాయాలకు గుర్రై అక్కడికక్కడే దుర్మరణం చెందినట్లు నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఈమేరకు స్కూటిని ఢీకొట్టిన కారు డ్రైవర్ కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వకు చెందిన రవిన్‌దుర్వెగా గుర్తించినట్లు, స్కూటిని ఢీకొట్టిన కారు సమీపంలోని కల్వర్టును ఢీకొట్టినట్లు విచారణలో తేలిందని , మృతురాలి భర్త గతంలో చనిపోగా ఆమె మామ కొంకని రంగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి



**నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సమీపంలో శనివారం గుండెపోటుకు గుర్రై లారీ డ్రైవర్ మృతిచెందిన సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు జహల్లు (37) అనే లారీ డ్రైవర్ ఫ్రాక్టర్ అండ్ గాంబుల్ (పి.జి) నుండి లారీ డ్రైవింగ్ చేస్తూ హైద్రాబాద్ వెళ్తుండగా నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ శివారులో లారీ ఆపి పక్కనే ఉన్న ఆసుపత్రికి వెళ్లే సమయంలో గుండెపోటుకు గుర్రై జహల్లు అక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఈ మేరకు విషయాన్ని గమనించిన గ్రామస్తులు సదరు లారీ డ్రైవర్ వద్ద ఉన్న కంపెనీ ఐడి కార్డ్, ఆధార్ కార్డ్ సహాయంతో కంపెనీ కి, పోలీస్ అధికారులకు సమాచారం అందించినట్లు సి.ఐ వివరించారు. అనంతరం కంపెనీ ప్రతినిధులు మృతుడి బంధువులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలానికి చేరుకున్న జహల్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ వివరించారు.

## రేపు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు రేపు 22 వ తేదీన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం లో నూతన పాలకవర్గం చే ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయిస్తారని ఆమె వివరించారు. అందుకోసం పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి నూతన పాలక మండలి సభ్యులు హాజరై ప్రమాణ స్వీకారం చేయాలని ఆమె కోరారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి ఎస్సై వెంకటేష్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) నేడు ఆమనగల్లు కోర్టులో నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వెంకటేష్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాల తో గొడవలు పడి కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు వృధా చేసుకోవద్దని ఆయన సూచించారు. లోక్ అదాలత్ లో రాజీ పడ దగిన కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఫిర్యాదు దారులతో కక్షి దారులు రాజీ పడి కేసుల నుండి విముక్తి పొందాలని ఆయన తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రమాద నివారణే ప్రాణ రక్షణ

- పరిశ్రమల భద్రతపై మాక్ డ్రిల్... సమన్వయమే శక్తి
- అత్యవసర వేళల్లో సత్వర స్పందన అవసరం
- డిసెంబర్ 22న చెర్లపల్లిలో మాక్ ఎక్సర్సైజ్: జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 20): వరదలు, పరిశ్రమల ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణనష్టం, ఆస్తి నష్టం తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌ను ఈ నెల డిసెంబర్ 22వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు చెర్లపల్లిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన చెర్లపల్లి స్మార్ట్ టెర్మినల్ (హైదరాబాద్ టెర్మినల్)లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కేంద్రం సర్వే నెం.183, ఫేజ్3, మహాలక్ష్మి నగర్, చెర్లపల్లి, సికింద్రాబాద్ పరిధిలో ఉన్నదని తెలిపారు. పరిశ్రమల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు తదితర ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలి, ప్రాణనష్టం తగ్గించేందుకు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలి, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. మాక్ డ్రిల్‌ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి స్థాయి ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ యాజమాన్యం పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు వాస్తవ ప్రమాదాల సమయంలో వేగవంతమైన, సమర్థవంతమైన స్పందనకు ఎంతగానో ఉపయోగపడతాయని, తద్వారా ప్రమాదాలలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం ఎక్కువగా జరగకుండా అడ్డుకోవచ్చని జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను చేరుస్తుంది

- హైకోర్టు జస్టిస్ కె. లక్ష్మణ్
- ఘనంగా ఆర్క గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం
- క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను చేరుసుంది.

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)**: క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను చేరుస్తుందని హైకోర్టు జస్టిస్ కె. లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ సర్కిల్ ఆర్క గ్లోబల్ ఇంటర్నేషనల్ పాఠశాల 16వ వార్షికోత్సవ వేడులను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా తెలంగాణా హైకోర్టు జస్టిస్ కె. లక్ష్మణ్ హాజరై జ్యోతి ప్రజ్వళణ చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనతంరం ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని, విద్యార్థుల్లో నైతిక విలువలు కుటుంభవిలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భాద్యతలను తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై మక్కువ చూపుతున్నా..కాని కృత్రిమ మేధో సామర్ధ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రముఖ పాత్రను పోషించాలని, పిల్లల ఏకాగ్రత పెరగాలంటే డిజిటల్ గ్యాడ్జెట్స్ కి ధూరంగా ఉండేలా చూచుకోవలసిన భాద్యత తల్లిదండ్రులదేనని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను వీణుల విందు కలిగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాగంటి నరసింహమూర్తి, ప్రిన్సిపల్ పొన్నూరు ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు భవాని, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ ఆర్క గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికొత్సవ వేడుకలను ప్రారంభిస్తున్న హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్.

# పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రోత్సహం

- మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలలో 'ఆల్ ఇన్ వన్' మోడల్ పెపర్ బుక్స్ పంపిణీ

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** : మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్ ' మోడల్ పేపర్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. రానున్న పదవ తరగతి పోటీ పరీక్షల నేపథ్యంలో పేద విద్యార్థులకు ప్రోత్సహం అందించాలనే ఉద్దేశంతో జివిస్టీ కో–ఆర్డినేటర్320 ఎఫ్. రేవురి రమణా రెడ్డి, కృష్ణవేణి స్కూల్ వైకుంఠం కవిత రాజేందర్. హెడ్ కానిస్టేబుల్ లావణ్య శ్రీనివాస్ సౌజన్యంతో విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మోడల్ పేపర్ బుక్స్ ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాథంగౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పోటీ పరీక్షలలో మరింత నైపుణ్యతను పెంపొందించేందుకు తమ బాధ్యతగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పరీక్ష ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు భవిష్యత్తులో స్కాలర్ షిప్ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధిగా ఎక్స్టెన్షన్ చైర్పర్సన్ మరియాల అశోక్, ప్రధాన కార్యదర్శి పల్లెబాలరాజు గౌడ్, ఉపాధ్యాక్షుడు సంకూరి మహేందర్రావు, బింగి బిక్షపతి. ఉట్కూరి రాజు, సావిత్రి, చందన, మహేష్, ఘట్కేసర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సారా శ్రీనివాస్. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సత్యప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆల్ఇన్వన్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు నాథం గౌడ్.



# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వార్థ కార్యక్రమం ద్వారా ఈనెల 22 నుండి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల వైద్యధికారి కిరణ్ కుమార్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రతిరోజూ 250 నుండి 300 మంది ప్రభుత్వ పాఠశాలలా విద్యార్థులకి కంటిపరీక్షలు నిర్వహించి వాళ్లలో వక్రీభవన లోపాలని గుర్తించి దృష్టి లోపాలు ఉన్న వారికి నెల లోపల కళ్లద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఉప్ప సర్పంచ్ కొలుముల శామప్ప



దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(డిసెంబర్ 20): మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో ఉప సర్పంచ్ గా కోలుముల శ్యామప్ప ఎన్నికయ్యారు. ఉప్ప సర్పంచ్ కి ముగ్గురు ఆశవహులు ఉన్న చివరికి వార్డు సభ్యుల ఓటింగ్ ద్వారా ఉప సర్పంచి ఏకగ్రీవంగా కోలుముల శామప్పను ఎన్నుకున్నారు. అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పరిష్కారానికి కృషి చేస్తానని హమీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన చల్లాపూర్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# కేటీఆర్‌తో కలసిన పెద్దేముల్ మండల బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌తో కలసిన పెద్దేముల్ మండలబీఆర్ఎస్ నాయకులు సర్పంచ్‌లు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 20)**:

హైద్రాబాద్‌లోని తెలంగాణ భవనంలో శనివారం పెద్దేముల్ మండల బీఆర్ఎస్ నాయకులు, నూతన సర్పంచ్‌లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌తో కలిశారు. పెద్దేముల్ మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సమక్ష్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

తాండూరు నియోజక వర్గంలో పెద్ద సర్పంచ్‌లు గెలవడం శుభపరిణామం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మాపూర్ రమేష్, పెద్దేముల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రవి నాయక్. యాలటి శ్రీనివాస్, ధన్‌సింగ్‌నాయక్, పెద్దేముల్ , పాషాపూర్, ఎర్రగోడుతండా, మదనంతపూర్, బండమీదిపల్లి, బుద్దారం, రుక్మాపూర్, ఉరేంటితండాతో పాటు పలు గ్రామాల నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు దాసరి నర్సిములు, దాసరి ప్రసాద్, లక్ష్మన్, జ్ఞానేశ్వర్, బాలు, మాజీ సర్పంచ్‌లు మదనంతపూర్ గోవర్ధన్, శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
20 డిసెంబర్ 2025

# ముస్తాబవుతున్న పంచాయతీ కార్యాలయాలు



మంచాల గ్రామపంచాయతీ భవనానికి రంగులు వేస్తున్న దృశ్యం


రంగులు వేసి ముస్తాబు చేసిన ఆగపల్లి గ్రామపంచాయతీ భవనం

- రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచ్‌ల రాక
- ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతున్న కొత్త పాలకవర్గాలు

**మంచాల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 20) :** పంచాయతీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో గ్రామపంచాయతీలకు కొత్త పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచులు రేపు పదవీ బాధ్యతలు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాలకు రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు. కొత్తగా ఎన్నికైన వారు పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడానికి సన్నాహాలు ప్రారంభించారు. మండలంలో పలు గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు రంగులు వేస్తున్న దృశ్యాలు కనిపించాయి. అలాగే పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుర్చీతో పాటు, వార్డు సభ్యులకు ప్రత్యేకంగా ఫర్నీచర్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు నిరుపయోగంగా మారిన మరుగుదొడ్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల గదులను , పాలకవర్గ సమావేశాలు నిర్వహించే చాంబర్‌లను అందంగా ముస్తాబు చేస్తున్నారు.

# కందుకూరులో మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్

### విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం

**కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో కందుకూరు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణములోమ్యాథమెటిక్స్ ఫోరం మండల అధ్యక్షులు జి. సుగుణాకర్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు వి. అంజయ్య గణిత ఉపాధ్యాయులు వెంకటేశం, ధర్మనాయక్ బుగ్గ రాములు,పుష్ప, శ్రీనివాస్, రామ్ రెడ్డి, సురేష్, విజయలక్ష్మి లు పాల్గొని నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కందుకూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ... గణితం విద్యార్థి జీవితంను ఉన్నత స్థాయికి చేరుస్తుం దని పోటీ పరీక్షలలో గణితం అద్భుతంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల మ్యాథమె టిక్స్ ఫోరం అధ్యక్షులు జి సుగుణాకర్



మాట్లాడుతూ... విద్యార్థులలో గణిత పరమైన సృజనాత్మకతను వెలికి తీయడానికి రాష్ట్రస్థాయి లో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, విభిన్నమైన ప్రశ్నలు విద్యార్థుల మేధస్సును పరీక్షిస్తాయని ఆయన అన్నారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలు కందుకూరు మండల స్థాయిలో పదవ తరగతి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా తెలుగు మీడియం విభాగంలో కందుకూర్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని అర్చన ప్రథమ స్థానం లో సాధించగా, ద్వితీయ స్థానంలో కందుకూరు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని, కందుకూర్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థి దినేష్ లు సాధించారు. అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం విభాగంలో పులిమామిడి హై స్కూల్ కు చెందిన జి శ్రీలేఖ ప్రథమ స్థానంలో నిలువగా, తిమ్మాపూర్ హై స్కూల్ ఏ అజయ్ కుమార్, ఆకుల మైలారం హై స్కూల్ పి వైష్ణవి లు ద్వితీయ స్థానంలో నిలిచారు. మోడల్ స్కూల్ కేజీబీవీ విభాగంలో బి ప్రభాస్ ప్రథమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానంలో పి. తేజస్విని (కే జి బివి) టి శ్రీవల్లి పి వర్షిత లు నిలిచారు.అనంతరం విజేతలైన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ విశాఖపట్నం నిర్వాహకులు అందజేశారు.

# నేటి నుండి మాడ్గులలో ఉచిత కంటివైద్య శిబిరం

### కంటి వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలి : టాస్క్ సిఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20):** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న పేదల ఇబ్బందులు గుర్తించి ఐక్యతా ఫౌండేషన్, చెన్నై శంకరా నేత్రాలయ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నుండి ఈనెల 29 వరకు మాడ్గుల మండల కేంద్రంలో ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



తెలిపారు. మాడ్గుల వాసవీ ఫంక్షన్‌హాల్లో ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు ఈనెల 25నుండి 29 వరకు అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరాన్ని మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినీయోగం చేసుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కోరారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లా డుతూ దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన చెన్నై శంకరా నేత్రాలయ కంటివైద్యులచే తమ ఐక్యతా ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తిలలో ఉచిత కంటివైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి హాజరయ్యేవారందరు విధిగా తమ ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని వెంట తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు.

# యూరియా కోసం మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి లావణ్య



**కందుకూరు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** రైతులు ఎరువుల దుకాణాల వద్ద నిరీక్షించకుండా ఇంటి నుంచే మొబైల్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవచ్చుని, మొబైల్ యాప్ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య సూచించారు. శనివారం ఆమె రైతులకు మొబైల్ యాప్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు తమకున్న సాగుభూమి ప్రకారం ఇంటి నుంచి మొబైల్ యాప్ 2050 ద్వారా యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. బుక్ చేసుకున్న తర్వాత ఐడి నెంబర్ వస్తుందని అట్టి ఐడి నంబర్ తో పాటు ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తో డీలర్ వద్దకు డీలర్ వద్దకు వెళ్లి యూరియాను పొందవచ్చని పేర్కొన్నారు. తమ మొబైల్ లో ప్లే స్టోర్ ద్వారా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆధార్ నంబర్ తో పాసుబుక్ నెంబర్ లింక్ ఉన్న మొబైల్ కి ఓటీపీ వస్తుందని, దీన్ని నమోదు చేసిన తర్వాత భూమి విస్తీర్ణం పంటల సాగును తెలిపి ఎన్ని బస్తాల యూరియా కావాలని నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని వ్యవసాయ అధికారి సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు

- గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి
- ఆరుట్ల బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే సూచన


ఆరుట్ల సర్పంచ్ , వార్డు సభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) :** గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి పాటు పడాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుట్ల నూతన పాలక వర్గానికి సూచించారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేను కలిసారు. గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ..గ్రామ సమస్యల పరిష్కరానికి కృషి చేయాలన్నారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలు పొందాలన్నారు. చేసిన అభివృద్ధి పనులే మళ్లీ సర్పంచిగా గెలిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, పిఏసిఎస్ మాజీ చైర్మెన్ సికిందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చిందం రఘుపతి, వెంకటేష్, పున్నం రాము, ఎండీ జానీపాషా, చిందం జంగయ్య, లాలగారి జంగయ్య, నూతన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొందుర్గులో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కొందుర్గు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 20):** మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొందుర్గు మండల విద్యుత్‌శాఖ ఏఈ రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని శ్రీరంగాపూర్ 132 కేవీ సబ్ స్టేషన్ నుంచి మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ వరకు కొత్త లైన్‌ను వేసే పనులు జరుగుతున్నాయని, అందువల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఇందుకోసం వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. సాయంత్రం 4 గంటల తరువాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించనున్నట్లు ఏఈ రవి కుమార్ తెలిపారు.

# తెలంగాణ క్రీడాకారులు ప్రపంచ స్థాయికి ఎదగాలి

● ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి ● విద్యార్థులతో కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట,మేజర్ న్యూస్(డిసెంబర్ 20):** తెలంగాణ ప్రభుత్వం క్రీడ అభివృద్ధికి కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ లు అన్నారు. మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జగన్ గూడ గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్నా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రీడా పోటీలను శనివారం సందర్శించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి విద్యార్థులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడాడు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,...విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ,..గురుకుల పాఠశాలలో ఉన్న వసతులు ఉపయోగించుకొని, మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని, చైనాలో లాగా మహిళలందరూ వర్కింగ్ ఉమెన్స్ అని నిరూపించుకోవాలని, హౌస్ వైఫ్స్ కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కాంతమ్మ, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మూడు చింతలపల్లి అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, రమేష్,



మాజీ సర్పంచ్ లు కంఠం కృష్ణారెడ్డి, చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇద్రి రవీందర్ రెడ్డి, మూడు చింతలపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.


# రుద్రారం గోపాల్‌రెడ్డి ఇంట్లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

● మారుమోగిన అయ్యప్ప స్వాముల భజన కీర్తనలు ● పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు



పెద్దేముల్ మండల రుద్రారం గ్రామంలో పూజలు అందుకుంటున్న అయ్యప్ప సామి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 20):** పెద్దేముల్ మండల రుద్రారం గ్రామంలో శనివారం అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా సాగింది. గ్రామంలో అయ్యప్ప స్వామి శరణు గోషలు మారుమోగాయి. పెద్దేముల్ మండల రుద్రారం గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ లక్ష్మారెడ్డి సోదరుడు పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి నివాసంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాల దారణ వేసుకున్న అయ్యప్ప స్వాములు, మాజీ స్వాములు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు పడి పూజ జరిగింది. రుద్రారం గ్రామానికి చెందిన పిన్నెముల గోపాల్‌రెడ్డి కుమారుడు రాకేష్‌రెడ్డి మాలదారణ వేసుకున్న సందర్భంగా అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అయ్యప్ప స్వామిని కీర్తిస్థు స్వాములు భజన కీర్తనలతో శరణు గోషను మార్మోగించారు. పిన్నెముల లక్ష్మారెడ్డి – సుగుణమ్మ , గోపాల్‌రెడ్డి– తుంగభద్ర, మైపాల్‌రెడ్డి– స్వాతి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పూజలు గురు స్వామి జగ్గు స్వామితో ప్రత్యేక పూజలు చేయించారు.తాండూరు, పెద్దేముల్, వికారాబాద్, హైద్రాబాద్‌తో పాటు పలు గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గోని అయ్యప్ప పాటలు పాడారు. అయ్యప్ప పడిపూజ



పడి పూజల్లో పాల్గోన్న ఎమ్మెల్సీ బుయ్యాని మనోహర్‌రెడ్డి

కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దారాసింగ్, తాండూరు మున్సిఫల్ మాజీ చైర్మన్ విశ్వనాథం గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్‌నారాయణరెడ్డి, తాండూరు ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, తట్టెపల్లి పీఏసీఎస్ మాజీ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోమ్ము గోపాల్‌రెడ్డి, పెద్దేముల్ పీఏసీఎస్ మాజీ డైరక్టర్ కోహీర్ రవి శంకర్, నాయకులు , సర్పంచ్‌లు మదుసుధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణగౌడ్, నాగిరెడ్డి, సురేష్‌నాయక్ , రవి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ప్రవీన్‌కుమార్, ఆంజిల్‌రెడ్డి, రాము నాయక్, లాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఇందూరు మహేష్, ఇందూర్ బాలు, వెంకటరెడ్డి, ఉప్పరి వీరేషం, నర్సిములుతో పాటు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలన్నారు.అయ్యప్ప స్వామి కృపతో అందరు సంతోషంగా ఉండాలన్నారు. తాండూరు నుండి షభరి మలైకు పాధయాత్ర వెల్లిన తాండూరు నియోజక వర్గ అయ్యప్ప స్వాములకు పిన్నెముల లక్ష్మారెడ్డి, పిన్నెముల గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.అయ్యప్ప స్వామి పిన్నెముల రాకేష్‌రెడ్డి స్వామి తల్లి తండ్రులు గోపాల్‌రెడ్డి– తుంగభద్రలకు పాద పూజ చేశారు.





# ఆలయ అభివృద్ధికి ఈఓ ఆటంకం

● కమిటీ ఆగ్రహం యంనంపేట్ శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ఆరోపణలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) :** యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు ఆలయ ఈఓ భాజ్యలక్ష్మి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆలయ కమిటీ చైర్‌పర్సన్ నర్రి మంజుల శ్రీశైలం ఆరోపించారు. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్ పరిధి యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, ఈఓ చేసిన ఆరోపణలను ఖండించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, ఈఓ స్వేచ్ఛాచార ధోరణితో వ్యవహరిస్తూ ఆలయ అభివృద్ధి నిర్ణయాలను అడ్డుకుంటున్నారని తెలిపారు. సక్రమ లెక్కలు చూపకపోవడం, పాలకవర్గ సభ్యులను పట్టించుకోకపోవడం, సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని వాపోయారు. భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించాలని సూచించినప్పటికీ, అనుమతుల పేరుతో కాలయాపన జరుగుతుందని ఆరోపించారు. బ్రహ్మోత్సవాల ఖర్చుల విషయంలో స్పష్టత లేకపోవడం, తెల్లకాగితాలపై లెక్కలు రాయడం వంటి చర్యలు ఆదాయ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని అన్నారు. ఈఓ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు తమపై ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించిన మంజుల, అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆలయాభివృద్ధి కోసం పాలకవర్గం కృషి చేస్తుంటే, ఈఓ వైఖరి పనులకు అడ్డంకి అవుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నల్లరాళ్ల శ్రీలత, పోలగోని శ్రీకాంత్ గౌడ్, పత్తువు పోశెట్టి, నునావత్ నాగర్జున తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ భారత్... శ్రేష్ట భారత్



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20) :** జాతీయ సమైకతను బలోపేతం చేసే దిశగా, విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకుంటూ అందరిని ఆకట్టుకునే కార్యక్రమాలను నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం రవి కుమార్ తెలిపారు. పోచారం సర్కిల్ పరిధి ప్రతాప్ సింగారం పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏక్ భారత్ శ్రేష్ట భారత్ వేడుకలు నిర్వహించబడ్డా యి. తెలంగాణ, హర్యానా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే విద్యార్థుల వేషధారణ, నాటక ప్రదర్శనలు పాఠశాల ఆవరణను సజీవంగా మార్చాయి. హెచ్ఎం రవి కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2015లో సర్దార్ పటేల్ జయంతి సందర్భంలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సాంస్కృతిక అవగాహన, ఐక్యతను ప్రోత్సహించడానికి ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా...

● గోగ్య నాయక్ తండా సర్పంచ్ భాస్కర్ నాయక్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (డిసెంబర్ 20 ):** చౌడాపూర్ మండల పరిధిలోని గ్రామపం చాయతీ నూతన పాలకవర్గంలో భాగంగా గోగ్య నాయక్ తండా నూతన సర్పంచ్‌గా ఎన్నికైన భాస్కర్ నాయక్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలు నాపై ఉన్న నమ్మకంతో గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ రుణపడి ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని అన్నారు.

# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు ప్రజావ్యతిరేకం



తోటకూర వజ్రేష్ యాదవ్

● గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకం కొనసాగాలి ● మేడ్చల్‌లో నేడు నిరసన

మేడ్చల్, మేజర్ న్యూస్(డిసెంబర్,20): కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పేరును మార్చాలని తీసుకున్న నిర్ణయం ప్రజావ్యతిరేకమని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా నేడు ఉదయం 10:00 గంటలకు మేడ్చల్ ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం గాంధీ ఆశయాల ప్రతిరూపమని, ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం చరిత్రను, ప్రజల హక్కులను అవమానించడమేనని వజ్రేష్ యాదవ్ విమర్శించారు.

ఇటువంటి నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని నియోజకవర్గ ఇంచార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు, బ్లాక్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, మాజీ మేయర్లు, మాజీ ఛైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ, సేవాదళ్‌తో పాటు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఎంజీఎన్ఆర్ఈజీఎస్' పేరుమార్పు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈ నిరసన ద్వారా కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు.



# తాండూరు సెగ్మెంట్‌లో సర్పంచ్‌లుగా సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

- ● కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్ని కుట్రలు చేసిన ఆదరక, బెధరక విజయం సాధించారు
- ● మాజీ ఎమ్మెల్యే పైలెట్ కృషి అభినందనీయం
- ● బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ వెల్లడి





ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీర్

**తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 20)** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో అత్యధిక గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు సర్పంచ్ లుగా, వార్డు మెంబర్స్ గా గెలుపొందడం అభినందనీయం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ పేర్కొన్నారు. లోకల్ బాడీస్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్త చాటి కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారు అని అన్నారు హైదరాబాద్ నగరంలోని తెలంగాణ భవన్‌లో శనివారం నాడు తాండూరు నియోజకవర్గంలో కొత్తగా గెలుపొందిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగా గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు. వార్డు మెంబర్స్, తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యం లో హైదరాబాద్ తరలి వెళ్లారు ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో కేటీర్ మాట్లాడు తూ మాజీ ఎమ్మెల్యే పైలెట్ కృషి, పట్టుదలతో అధిక స్థానాలు గెలుపొందారు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్ని బెదిరింపులకు పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగారుఅని అన్నారు ముమ్మందు ఇక బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు పార్టీ శ్రేణులు ఇదే వేగంతో ముందుకు సాగాలి అని చెప్పారు తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో అరవై ఐదు కు పైగా సర్పంచ్ స్థానా లు గెలుపొందడం జరిగింది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ కీ ఇక కాలం చెల్లింది అని అన్నారు ఈ సమావేశం లోపార్టీ సీనియర్ నేతలు శ్రీశైల్ రెడ్డి, నర్సి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామలింగారెడ్డి, ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త సర్పంచ్ లను కేటీర్ సన్మానం చేశారు.

# ప్రజల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 20):** ప్రజల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించు కొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రతలపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడు తూ... రోడ్డు భద్రత నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అధికారులు బాధ్యత తో పాటు మానవతా దృక్పథంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ బాధ్యతలలో సంతృప్తిని కలిగించే విధంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు సంబంధించిన పనులను చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ రహదారులపై ఉన్నటువంటి గుంతలను పూడ్చి వేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జాతీయ రహదారులకు గల అనుసంధాన రోడ్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారిని కలెక్టర్ ఆదేశించారు. మలుపులు ఉన్న రోడ్లను గుర్తించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

జాతీయ రహదారుల జంక్షన్లలో సోలార్ వీధిలైట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పాఠశాల కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాధ్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టి వైద్య సేవలు అందించాలని డిపో మేనేజర్‌కు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులలో రక్తము నిలువలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. మోతాదుకు మించి రవాణా చేపడుతున్న వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. అక్రమంగా మైనింగ్ చేస్తున్న వాహనాలపై దృష్టి సారించాలని, అదేవిధంగా రవాణ, మైనింగ్ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ అవసరం

● కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తాం : జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 20):** విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సర్వాంగ అభివృద్ధికి ఎంతో అవసరమని, అందుకు కావలసిన గ్రౌండ్‌లు, క్రీడా పరికరాలు, శిక్షణా సౌకర్యాలు అందిస్తామని మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు హామీ ఇచ్చారు. శనివారం శామీర్‌పేట్ మండలం హకీంపేటలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, నిర్వహిస్తున్న క్రీడలు, కోచ్‌లు అందిస్తున్న శిక్షణపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడి, విద్యతో పాటు క్రీడల్లోనూ ఆసక్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న క్రీడలతో పాటు ఇంకా ఏయే క్రీడలు కావాలన్న విషయమై విద్యార్థులను అడగగా, బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, స్కేటింగ్, రైఫిల్ షూటింగ్, వాలీబాల్, సైక్లింగ్, హాకీ వంటి క్రీడలకు అవసరమైన గ్రౌండ్‌లు, పరికరాలు కావాలని విద్యార్థులు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల వరకు వెళ్లే విద్యార్థులపై ప్రభుత్వం ఒక్కొక్కరిపై రూ.4 నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేస్తోందని కలెక్టర్ వెల్లడించారు. కోచ్‌లు ఎంత శిక్షణ ఇచ్చినా, విద్యార్థుల్లో చిత్తశుద్ధి, అంకితభావం, స్వీయ క్రమశిక్షణ ఉంటేనే విజయాలు సాధ్యమని సూచించారు. కాలానుగుణంగా ఆలోచనలు, అభిప్రాయాలను నవీకరించుకుంటూ ముందుకు సాగాలని, చదువులోనూ క్రీడల్లోనూ లక్ష్య సాధనతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఉద్యోగ పరంగా గానీ, వ్యాపార పరంగా గానీ అవసరమైన సహాయాన్ని తప్పకుండా అందిస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సివిల్స్ చేయాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశం, సలహాలు ఎప్పుడైనా అందిస్తానని తెలిపారు. అనంతరం జిమ్నాస్టిక్ హాల్‌తో పాటు క్రీడా మైదానాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

• పట్నం మహేందర్ రెడ్డి



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(డిసెంబర్, 20):** ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఘట్ కేసర్ లోని బంధన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి 350 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్ల 6 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మండలంలో 46 మందికి, మేడిపల్లిలో 110 మందికి, కీసరలో 60 మందికి, కాప్రాలో 16 మందికి మూడు చింతలపల్లి మండలంలో 32 మందికి, మేడ్చల్ మండలంలో 86 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సుల ప్రయాణాలను కల్పించడంతోపాటు అర్హులైన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులను, సన్న బియ్యం ను కొత్తగా పంపిణీ చేసిందని చెప్పారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లా మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నామని పేర్కొంటూ50 చర్చిలకు 30 వేల చొప్పున 15 లక్షల నిధులను మహేందర్ రెడ్డి పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మేడ్చల్ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి, హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, ఘట్కేసర్ మండల తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత ఉపాధి అనుసంధాన ఇంధనంగా
# వికసిత్ భారత్ : జీ రామ్–జీ’ చట్టం

• బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,20):** భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 70 శాతానికి పైగా జనాభా ఉపాధి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతూ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ‘వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక (గ్రామీణ)’ బిల్లు గ్రామీణ భారత అభివృద్ధికి కీలకమైన అడుగుగా నిలుస్తోందని బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2005లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు మహాత్మా గాంధీ పేరు లేకపోయినా, 2009 పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ మహాత్ముని పేరును వాడుకుందని విమర్శించారు. నేడు అదే అంశంపై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీళ్లు కారుస్తోందని ఆరోపించారు. పథకం ప్రారంభ దశలో రోజువారీ వేతనం రూ.127 నుండి రూ.300లకు పెంచిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని తెలిపారు. అలాగే యూపీఏ హయాంలో పదేళ్ల కాలంలో రూ.2 లక్షల 13 వేల కోట్లుగా ఉన్న కేటాయింపులు, మోదీ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2025 వరకు రూ.7 లక్షల 80 వేల కోట్లకు పెరిగినట్లు వెల్లడించారు.గత కాంగ్రెస్ పాలనలో ఈ పథకం పేరుతో కోట్లాది రూపాయల అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించిన ఆయన, మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ఆఃఖీ) విధానం ద్వారా లబ్ధిదారులకు ఏడు రోజుల వ్యవధిలోనే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతోందని తెలిపారు.ఇది లబ్ధిదారులకు అత్యంత ఉపయోగకరమైన సంస్కరణగా అభివర్ణించారు. ఈ పథకం కింద జిల్లా, బ్లాక్, గ్రామ పంచాయతీ స్థాయిలో స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసుకునే అవకాశం ఉండటంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు దృఢమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, జీవనోపాధి అభివృద్ధి, ప్రకృతి సంరక్షణ అనే నాలుగు ప్రధాన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ బిల్లును రూపొందించారని వివరించారు. వ్యవసాయ పనుల సమయంలో కార్మికులకు ఇబ్బందులు కలగకుండా 60 రోజుల విరామ నిబంధనను కూడా ఈ చట్టంలో పొందుపరిచినట్లు తెలిపారు.అలాగే, ఉపాధి కోసం నమోదు చేసుకున్న వారికి 15 రోజుల్లోపు పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాల్సిందేనని చట్టబద్ధమైన హామీ ఇవ్వడం ఈ బిల్లులోని మరో ముఖ్యమైన అంశమని స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో ఉన్న లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు సాగుతున్న వేళ, ప్రతి మంచి చర్యను అడ్డుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు. మహాత్మా గాంధీ పేరుతో కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఇందిరాగాంధీ పేరుతో 27, రాజీవ్ గాంధీ పేరుతో 25 పథకాలు నిర్వహించిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రతి అంశంలోనూ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విష ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో తగిన సమాధానం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

# రైతుల భూముల హక్కులకు భరోసా...

• హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు నూతనకల్ రైతుల వినతి




**మేడ్చల్,మేజర్ న్యూస్(డిసెంబర్, 20):**

హెచ్ఎండిఏ పరిధిలోని రైతుల సమస్యలపై నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ, హర్యానా రాష్ట్ర గవర్నర్‌ను నూతనకల్ గ్రామ రైతులు కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ....

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కారణంగా భూసేకరణలో ఎదురవుతున్న నష్టపరిహారం సమస్యలు, అలాగే పారిశ్రామిక అవసరాల పేరిట రైతుల భూములను మళ్లించే ప్రక్రియ తమ జీవనాధారాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పరిధిలో అమలులో ఉన్న కన్జర్వేషన్ జోన్లు వంటి పరిమితి జోన్లను తొలగించి, రైతులకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించారు.రైతుల వాదనలు శ్రద్ధగా విన్న గవర్నర్ బండారు దత్తాత్రేయ, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బక్క శంకర్ రెడ్డి, అశోక్ గౌడ్, పీఏసీ్స చైర్మన్ సురేష్ రెడ్డి, ఉసి గారి గిరిబాబు, తలారి బాలకృష్ణ, గిరి చారి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బీజేపీ యువనేత ఆకుల రవీందర్ మృతి

• ఎల్లంపేటలో విషాద ఛాయలు



**మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్, 20):** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంకు చెందిన బీజేపీ యువనేత ఆకుల రవీందర్ ఆకస్మిక మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. అయ్యప్ప దీక్షలో భాగంగా శబరిమల యాత్రకు వెళ్తూ మార్గ మధ్యంలో పలని సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం వద్ద గుండెపోటుతో ఆయన కన్నుమూశారు.గతంలో మేడ్చల్ మండల బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా సేవలందించిన రవీందర్, గ్రామంలోని ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా మెలసి, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలను తీవ్రంగా కలచివేసింది.ఈ వార్త తెలియగానే గ్రామంలో శోకసంద్రం నెలకొంది. రవీందర్ సేవలను గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.

# ముగిసిన వార్డు సభ్యులు యాదయ్య సైకిల్ యాత్ర

• సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

• జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసిన ఎన్నారం యాదయ్య



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 20):** తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని కోరుతూ వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం నాగ్ సాన్ పల్లి గ్రామ 1 వ వార్డు సభ్యులు ఎన్నారం యాదయ్య చేపట్టిన సైకిల్ యాత్ర నాలుగు రోజులు పూర్తి చేసుకొని శనివారం అసెంబ్లీ దగ్గరకు చేరుకొని అమరవీరుల స్తూపం దగ్గర నివాళులర్పించి యాత్రను ముగించారు. ఎన్నారం యాదయ్య చేపట్టి సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర చేపట్టిన వార్డు సభ్యులు ఎన్నారం యాదయ్య మాట్లాడుతూ.... రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లాలో రోడ్లు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్లు బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు బస్సులను గత కొన్ని సంత్సరాలుగా నిలిపివేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సులను పునరుద్ధరించాలని ఆయన పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మీసాల మల్లేష్, నాగ్ సాన్ పల్లి నాయకులు చామల ప్రభాకర్ రెడ్డి, ఎన్నారం రవీందర్‌లు పాల్గొన్నారు.

